GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 23 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 23-09-2024 | పేజీలు : 3

డేట్, టైమ్ ఫిక్స్ చేయండి

పొంగులేటికి కేటీఆర్ సవాల్

టీ.మీడియా ,సెప్టెంబర్ 22, హైదరాబాద్: అమృత్ టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరిస్తున్నానని చెప్పారు.హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆదివారం మీడియాతో మాట్లాడారు. సవాల్ స్వీకరిస్తున్నా.. "నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇద్దరం కలిసి హైకోర్టు సీజే దగ్గరకి పోదాం.. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఎం జరగలేదు అంటే.. నేనే రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రావడానికి ఆ మంత్రికి ఇబ్బంది ఉంది అంటే డేట్, టైం ఫిక్స్ చేయండి.. ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదాం" అని కేటీఆర్ తేల్చి చెప్పారు.- మంత్రికి, ముఖ్యమంత్రికి ఒకటే చెప్తున్నానని, ఇప్పటికైనా ఆ టెండర్లు రద్దు చేయాలని అన్నారు.

బిఆర్ఎస్ హయాంలోనే లాభాలు..

బిఆర్ఎస్ పాలనలో సింగరేణి అద్భుత ప్రగతి సాధించిందని కేటీఆర్ అన్నారు. పదేండ్లలో సింగరేణి లాభాలు గణనీయంగా పెరిగాయన్నారు. లాభాల్లో కార్మికుల వాటా పెంచుకుంటూ వచ్చామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో పది పైసల వాటా మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. టీడీపీ పాలన ఉన్న ఐదేండ్లలో 10 పైసల వాటా మాత్రమే ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో 11 పైసల నుంచి 20 పైసల వరకు మాత్రమే ఇచ్చారన్నారు. 1999 నుంచి 2014 వరకు కేవలం రూ.376 కోట్లు మాత్రమే సింగరేణి కార్మికులకు ఇచ్చారు. కాంగ్రెస్ పాలనతో లాభాలు ఎన్నడూ ?400 కోట్లు దాటలేదు. లాభాలను వెయ్యి కోట్లు దాటించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే. తొమ్మిదిన్నరేండ్లలో తాము ?2,780 కోట్లు ఇచ్చామని చెప్పారు

కార్మికులకు సీఎం రేవంత్ మోసం

2022-23లో సింగరేణి లాభాల్లో కార్మికులకు 32 శాతం వాటా ఇచ్చాం. సగటున ఒక్కో కార్మికుడికి ?లక్షా 60వేలు చెల్లించాం. సింగరేణిని, కార్మికులను ముఖ్యమంత్రి వెన్నుపోటు పొడుస్తున్నడు. కార్మికుల రెక్కల కష్టాన్ని కాంగ్రెస్ సర్కార్ దోచుకుంటున్నది. 33 శాతం వాటా ఇస్తున్నామని సీఎం తప్పుడు ప్రకటనలు చేస్తున్నడు. సింగరేణి లాభాలు ?4701 కోట్లు అయితే 33 శాతం వాటా ఇచ్చామంటున్నారు. కార్మికులకు ?1551 కోట్లు బోనస్ ఇవ్వాలి. ఒక్కో కార్మికుడికి ?3.70 లక్షలు రావాలి. కానీ ?లక్షా 90 వేలు మాత్రమే ఇస్తున్నరు. 16 శాతం మాత్రమే ఇస్తున్నామని కాంగ్రెస్ ఒప్పుకోవాలి. వాటా విషయంలో మోసం చేయొద్దు..సింగరేణి కార్మికులను మోసం చేయకండి. స్పష్టంగా చెప్పండి' అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనుబంధ సంఘాన్ని గెలిపించినందుకు మీరిచ్చేది ఇదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరిపై సీపీఐ కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడకపోతే సింగరేణిని ప్రైవేటుపరం చేస్తారన్నారు. ఈ కుట్రను కార్మికులు గుర్తించా లన్నారు. తాము చెప్పిన దాంట్లో తప్పుంటే ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.

పవిత్రతను కాపాడటంలో... రాజీ ప్రసక్తే లేదు

-అన్ని ఆలయాల్లోనూ సంప్రోక్షణ
-మహాశాంతి యాగం నిర్వహణ
-ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబు

టీ మీడియా, సెప్టెంబర్ 22, తిరుమల :తిరుమల పవిత్రతను కాపాడే విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుమల ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందన్న విషయంపై మంత్రులు, ఉన్నతాధికారులు, టీటీడీ ఈవో, ఆగమ శాస్త్ర పండితులు ఉండవల్లిలోని తన నివాసంలో సీఎం సమీక్ష నిర్వహించారు. టీటీడీ ప్రక్షాళన, ఆలయ సంప్రోక్షణకు సంబంధించి ఈవో శ్యామలరావు ఇచ్చిన ప్రాథమిక నివేదికను అందించారు. ఈ నివేదికపై సమావేశంలో చర్చించారు.శ్రీవారి ఆలయ సంప్రోక్షణపై ఆగమ సలహాదారులు, వేద పండితుల సూచనలను ఈవో సీఎంకు నివేదించారు. మరిన్ని సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

అన్ని దేవాలయాల్లోనూ సంప్రోక్షణ

తిరుమలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో సంప్రోక్షణ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. మరిన్ని సంప్రదింపులు జరిగాకే సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. ఏ మతానికి చెందిన ప్రార్థనా మందిరాల్లోనైనా కచ్చితంగా అదే వర్గానికి చెందిన సిబ్బంది ఉండేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు.

మహా శాంతి యాగం

తిరుమల శ్రీవారి ఆలయంలోమహా శాంతి యాగాన్ని నిర్వహించేందుకు టీటీడీ శరవేగంగా ఏర్పాట్లు చేస్తుంది. ఆలయంలోని యాగ శాలలో అర్చకులు ఈ హెూమం నిర్వహించనున్నారు. రేపటి రోజున రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో.. రేపు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహా శాంతి హెూమాన్ని అర్చకులు నిర్వహించనున్నారు.ముందుగా మహాశాంతి యాగం, వాస్తు హెూమం నిర్వహిస్తారు. చివరిగా పంచగవ్యాలతో సంప్రోక్షణను అర్చకులు నిర్వహించనున్నారు. శ్రీవారికి నిర్వహించే ఆర్జిత సేవలకు ఆటంకం కలగకుండా ఒక్క రోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు.బ్రహ్మోత్సవాలకి చంద్రబాబుకు ఆహ్వానంపవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో అక్టోబర్ 4వ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని చంద్రబాబును టీటీడీ ఆహ్వానించింది. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వచ్చిన దేవస్థానం ఈవో జె.శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించి%%బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనం ఇచ్చి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అధికారులకు, పండితులకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

ఫలితాల్లో తగ్గని నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ

రెండో స్థానంలో ప్రతిపక్ష నేత సజిత్ ప్రేమదాస

మూడో స్థానంలో ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే

టీ మీడియా, సెప్టెంబర్ 22,ఢిల్లీ:

శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్పీపీ) పార్టీ నాయకుడు అనుర కుమార దిసనాయకే భారీ ఆధిక్యంలో దూసుకెళు ్తన్నారు.ఆయనే కనుక విజయం సాధిస్తే తొలి వామపక్ష దేశాధినేతగా రికార్డులకెక్కుతారు. ప్రస్తుతం ఉన్న లీడ్స్ ఇలాగే కొనసాగితే దిస్సనాయకే

శ్రీలంక అధ్యక్ష పీఠంపై మార్క్సిస్ట్ నేత

శ్రీలంక 9వ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడిగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తారఇప్పటి వరకు ప్రకటించిన ఫలితాల్లో జనతా విముక్తి పేరమున పార్టీకి చెందిన మార్క్సిస్ట్ నేత, అనుర కుమార దిస్సనాయకే 7,27,000 (52 శాతం) ఓట్లను సాధించారు. ఆ తర్వాత 11 గంటల వరకు కూడా అదే స్థాయిలో దూసుకుపోయారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ప్రకటించిన ఫలితాల్లోనూ దిసనాయకే దూకుడు చూపారు.ఇక.. సమగి జన బలవేగయ (ఎస్జేబీ) పార్టీ అధ్యక్షుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సజిత్ ప్రేమదాస 3,33,000 (23 శాతం) ఓట్లను పొందారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న రణిల్ విక్రమ సింఘే 2,35,000 (16 శాతం) ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. అలాగే 22 పోస్టల్ జిల్లాల ఓట్లలో 21 దిసనాయకే గెలుచుకున్నారు.

స్పందించని విక్రమసింఘే..

కాగా, అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిని ఇంకా రణిల్ విక్రమసింఘే అంగీకరించలేదు. అయితే ఆయన ప్రభుత్వంలోని విదేశాంగ మంత్రి అలీ సబ్రీ మాత్రం ఎక్స్ వేదికగా స్పందించారు. ఆధిక్యంలో దూసుకెళ్తున్న అనుర కుమార దిసనాయకేను అభినందించారు.

"సుదీర్ఘమైన ఎన్నికల ప్రచారం తర్వాత ఫలితాలు స్పష్టంగా వచ్చాయి. నేను అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే కోసం భారీగా ప్రచారం చేశాను. శ్రీలంక ప్రజలు అనుర కుమార దిసానాయకేకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును నేను పూర్తిగా గౌరవిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టాన్ని గౌరవించడం చాలా ముఖ్యం. దిసనాయకే, అతని బృందానికి నా హృదయపూర్వక అభినందనలు" అని ఎక్స్లో అలీ సబ్రీ పోస్టు చేశారు.మరోవైపు, ప్రతిపక్ష నేత ప్రేమదాస పార్టీకి చెందిన హర్ష డిసిల్వా కూడా దిసనాయకేను అభినందించారు.భారీగా పుంజుకున్న దిసనాయకేఅధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సాధించిన ఫలితం ఊహించని స్థాయిలో ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వాస్తవానికి గత ఎన్నికల్లో దిసనాయకేకు 3 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత శ్రీలంకలో రాజకీయ, ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. ఈ క్రమంలో దేశంలో అవినీతిని రూపుమాపుతానని ఈ ఎన్నికల్లో దిసనాయకే హామీ ఇచ్చారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గు చూపారు.

తగ్గిన పోలింగ్ శాతం

శ్రీలంకలో అధ్యక్ష ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో 75 శాతం ఓటింగ్ నమోదైంది. 2019లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో దాదాపు 83 శాతం ఓటింగ్ జరిగింది. అప్పటితో పోలిస్తే ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం బాగా తగ్గింది. ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ఆధారంగా శ్రీలంక అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఎవరికైతే 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికవుతారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోతే, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కిస్తారు.

టీటీడీ పవిత్రత, ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు

ప్రధానికి జగన్ లేఖ

టీ మీడియా, సెప్టెంబర్ 22అమరావతి:

తిరుపతి లడ్డూ వివాదంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోంది. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. దీంతో పొలిటికల్ హాట్ స్పాట్ ఇప్పుడు లడ్డూ పే రచ్చ పీక్స్‌కు వెళ్లింది. కల్తీ వివాదం రాజకీయాలకు మరింత ఆజ్యం పోసింది. తప్పు చేసిన వాళ్లను ఉపేక్షించే ప్రసక్తేలేదంటోంది ప్రభుత్వం. మరోవైపు లడ్డూ వివాదంపై లాజికల్‌గా కౌంటర్ ఇచ్చే ప్రయత్నంచేస్తోంది వైసీపీ.మరోవైపు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పవిత్రతను దెబ్బతీసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని ఈ లేఖలో ఆరోపించారు. అంతేకాదు చంద్రబాబును గట్టిగా మందలించాలని, అసలు నిజాలు బయటపెట్టాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న దౌర్భాగ్య ఘటనలపై దృష్టి సారించేందుకు ఈ లేఖ రాస్తున్నానని, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత, సమగ్రత, ప్రతిష్టకు కోలుకోలేని నష్టం వాటిల్లిందని ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వేంకటేశ్వరుడికి భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది హిందూ భక్తులు ఉన్నారని, ఈ సున్నితమైన పరిస్థితిని జాగ్రత్తగా నిర్వహించకపోతే, ఈ అబద్ధం చాలా హాని కలిగిస్తుందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.టీటీడీ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు, తిరుమల ఆలయంలో ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉందని, నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని, దానికి బదులు తిరుమల జంతు కొవ్వును వాడారని ఆరోపించారు. లడ్డూల తయారీలో ఈ ప్రసాదం కోట్లాది మంది హిందువుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని జగన్ గుర్తు చేశారు. టీటీడీ పవిత్రతను పునరుద్ధరించాలని లేఖలో కోరిన జగన్, సున్నితమైన అంశాన్ని జాగ్రత్తగా హ్యాండిల్ చేయకపోతే చాలా తీవ్రమైన, విస్తృత పరిణామాలుంటాయన్నారు.కొత్త ప్రభుత్వం పనితీరుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న జగన్, ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను కూడా పెట్టలేకపోయిందని పేర్కొన్నారు. చంద్రబాబు సమర్థతపై ప్రజల్లో నమ్మకం పోయిందని జగన్ ధ్వజమెత్తారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే.. తిరుమల విషయంలో పచ్చి అబద్ధాలు చెప్తున్నారని జగన్ ఆరోపించారు. 6 నెలలకు ఓసారి ఈ-టెండరింగ్ ద్వారానే నెయ్యి కొనుగోళ్లు జరుగుతాయని, నెయ్యి కొనుగోళ్లపై దశాబ్దాలుగా ఇలాగే జరుగుతోందన్నారు. ప్రమాణాలకు తగ్గట్టు నెయ్యి లేకపోతే.. ట్యాంకర్లను వెనక్కి పంపడం గతంలో చాలాసార్లు జరిగిందని ప్రధాని మోదీకి రాసిన లేఖల్ జగన్ పేర్కొన్నారు.తిరుపతి ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. దీనికి సంబంధించి ల్యాబ్ రిపోర్టును కూడా విడుదల చేశారు. ఆ తర్వాత రాజకీయంగా వివాదం రేగింది.

జలతరంగిణిలో వైద్య విద్యార్థులు గల్లంతు

టీ మీడియా, సెప్టెంబర్ 22,అల్లూరి జిల్లా:ఏపీలోని అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జలతరంగిణి వద్ద ప్రమాదవశాత్తు జలపాతంలో పడి ఐదుగురు వైద్య విద్యార్థులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరిని స్థానికులు కాపాడగా%% మరో ముగ్గురి కోసం గాలిస్తున్నారు. గల్లంతైన ముగ్గురిలో ఇద్దరు యువతులు, ఒక యువకుడు ఉన్నారు. ఇంకా పూర్తి వివరాలు అందవలసిఉంది. కాగా, ఏలూరు ఆశ్రమ మెడికల్ కళాశాలకు చెందిన 14 మంది వైద్య విద్యార్థులు (ఆదివారం) మారేడుమిల్లి జలతరంగిని జలపాతాన్ని సందర్శించేందుకు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు

నర్సన్నను దర్శించుకున్న మంత్రులు..

టీ.మీడియా,సెప్టెంబర్22,యాదాద్రి :

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వ్యవసాయ సహకార, చేనేత శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ సాంప్రదాయాల ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో భాస్కర్ రావ్ స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసి లడ్డు ప్రసాదన్ని అందజేశారు.

అమెరికా-భారత్ మధ్య కీలక ఒప్పందం

అత్యాధునిక కిల్లర్ డ్రోన్ల సరఫరాకు డీల్

టీ మీడియా, సెప్టెంబర్ 22,ఢిల్లీ:

ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అమెరికా పర్యటనకు వెళ్లారు. ఇవాళ రాత్రి న్యూయార్క్?లో 'మోదీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమంలో ప్రధాని పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదిక కానుంది మరోవైపు భారత్ %-% అమెరికా మధ్య రక్షణ, వాణిజ్య బంధం బలపడుతోంది. ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కిల్లర్ డ్రోన్‌లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. ఈ ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు జో బిడెన్ ఖరారు చేశారు. భారతదేశం అమెరికా నుండి 16 స్కై గార్డియన్, 15 సీ గార్డియన్ రిమోట్‌గా పైలట్ చేసే విమాన డ్రోన్‌లను కొనుగోలు చేయబోతోంది. ఈ డ్రోన్ల ధర దాదాపు 3 బిలియన్ డాలర్లు.గత ఏడాది జూన్‌లో, రక్షణ మంత్రిత్వ శాఖ అమెరికా నుండి గాలి నుండి ఉపరితల క్షిపణులు, లేజర్-గైడెడ్ బాంబులతో కూడిన %హెూ-9దీ% స్కై గార్డియన్, సీ గార్డియన్ సాయుధ డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి ఆమోదించింది. భారత్-అమెరికా డిఫెన్స్ ఇండస్ట్రియల్ కోఆపరేషన్ రోడ్‌మ్యాప్‌ను మోదీ, బిడెన్ ప్రశంసించారు. ఈ రోడ్‌మ్యాప్ కింద, భారీ పరికరాలు, జెట్ ఇంజిన్‌లు, మందుగుండు సామగ్రి, గ్రౌండ్ మొబిలిటీ సిస్టమ్‌ల వంటి ఆయుధాల తయారీని చేర్చారు. ఈ ముఖ్యమైన సహకారంలో, లిక్విడ్ రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజనీరింగ్, సముద్ర భద్రతను పెంపొందించడానికి మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తికి కూడా ప్రాధాన్యత ఇవ్వనుంది.క్వాడ్ కాన్ఫరెన్స్ అనంతరం ఇరువురు నేతలూ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని చాలా పటిష్టంగా అభివర్ణించారు. పరస్పర ఆసక్తి ఉన్న రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకునేందుకు ఇరువురు నేతలు చర్చించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సహా ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై సమావేశంలో చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇటీవల మోదీ ఉక్రెయిన్ పర్యటనపై ద్వైపాక్షిక సమావేశంలో చర్చ జరిగింది.ఈ సమావేశంలో, యుఎస్-ఇండియా సిఇఒ ఫోరమ్‌కు కో-ఛైర్‌గా ఉన్న రెండు కంపెనీలు లాక్‌హీడ్ మార్టిన్ మరియు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య సి-130జె సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌పై టీమ్ ఒప్పందాన్ని ఇరువురు నేతలు అభినందించారు. %జ%-130 సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను నిర్వహించే భారత నౌకాదళం, గ్లోబల్ పార్టనర్‌ల సంసిద్ధతకు మద్దతుగా భారతదేశంలో కొత్త మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ సదుపాయాన్ని ఈ ఒప్పందం ఏర్పాటు చేస్తుంది. యుఎస్-ఇండియా రక్షణ, ఏరోస్పేస్ సహకారంలో ఇది ఒక ముఖ్యమైన దశ. ఇది ఇరుపక్షాల లోతైన వ్యూహాత్మక, సాంకేతిక భాగస్వామ్య సంబంధాలను ప్రతిబింబిస్తుంది.

రైళ్ల పేల్చివేతకు కుట్ర..

మధ్యప్రదేశ్‌లోని ట్రాక్‌పై 10 డిటనేటర్ల గుర్తింపు

టీ మీడియా, సెప్టెంబర్ 22, సగ్‌పాటా:

దేశవ్యాప్తంగా రైళ్ల పేల్చివేత కుట్ర మరోసారి బయటపడింది. మధ్యప్రదేశ్ లోని సగ్‌పాటా రైల్వేస్టేషన్ దగ్గర ట్రాక్‌పై 10 డిటనేటర్లు లభించడం తీవ్ర కలకలం రేపింది. జమ్ము కశ్మీర్ నుంచి కర్నాటకకు వస్తున్న ఆర్మీ ట్రైన్‌కు పెను ముప్పు తప్పింది. ట్రాక్‌పై డిటనేటర్లను గమనించిన లోక్ ఫైలట్ వెంటనే రైలును ఆపేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని రైల్వే అధికారులు ప్రకటించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ సమీపంలో మరో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై గ్యాస్ సిలిండర్‌ను చూసిన గూడ్సు రైలు డ్రైవర్ వెంటనే ఆపేశాడు.. కాన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఈ గూడ్స్ రైలు వెళ్తుండగా ప్రమాదం తప్పింది. ఇదిలావుండగా, ఉత్తరప్రదేశ్ నెలరోజుల్లో రెండోసారి ఇలాంటి ఘటన వెలుగు

లోకి వచ్చింది. కొద్దిరోజుల క్రితమే బివాని నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న రైలుకు పెనుప్రమాదం తప్పింది. ట్రాక్‌పై సిలిండర్ ఉండడంతో ట్రైన్‌ను ఆపేశాడు కాళింది ఎక్స్‌ప్రెస్ డ్రైవర్.

ఇక ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో రైలు ప్రమాదానికి పన్నిన కుట్ర భగ్నమైంది. ఉత్తరాఖండ్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న బల్వంత్ ఎన్‌క్లేవ్ కాలనీ వెనుక నైనీ జన్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణిస్తున్న ట్రాక్‌పై పాత 7 మీటర్ల పొడవైన టెలికాం స్తంభాన్ని ఉంచారు దుండగులు. ఇంతలో డెహ్రాడూన్ (డూన్) ఎక్స్‌ప్రెస్ అక్కడి నుండి వెళుతోంది. రైల్వే ట్రాక్‌పై స్తంభాన్ని చూసిన రైలు లోకో పైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో పెను ప్రమాదం తప్పింది. రైల్వే ట్రాక్‌పై స్తంభం ఉన్నట్టు సమాచారం అందుకున్న జీఆర్‌పీ, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాక్‌పై ఉన్న పిల్లర్‌ను అధికారులు తొలగించారు. ఆ తర్వాత రైలు ముందుకు సాగింది. అంతకుముందు ఘాజీపూర్‌లో రైల్వే ట్రాక్‌పై పెద్ద చెక్క దిమ్మెను ఉంచారు. ఫ్రీడమ్ ఫైటర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌ను ఢీకొట్టింది. అయితే రైలు పట్టాలు తప్పకుండా లోకో ఫైలట్ కాపాడారు. ఈ వరుస ఘటనలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైళ్ల పేల్చివేత కుట్రలపై %చీ×ూ% దర్యాప్తు చేపట్టింది.

సమస్యలపై పోరాడే నాయకులకే ప్రజాదరణ

టీ మీడియా, సెప్టెంబర్ 22, వనపర్తి బ్యూరో :

ప్రజా సంక్షేమం కోసం కె.సి.ఆర్ నాయకత్వాన్ని బలపరుదాం. బి.ఆర్.ఎస్ పార్టీనీ కాపాడుకుందాం.

ప్రజాసమస్యలపై పోరాడే నాయకులే ప్రజాదరణ పొందుతారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉందాం అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి తెలిపారు. నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకుల, ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం అదివారం నిరంజన్ రెడ్డి అధ్యక్షతన వారి స్వగృహంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులకు పలు సూచనలు చేస్తూ నాయకులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యదక్షత,అనుభవం లేని ప్రభుత్వం నేడు పరిపాలనలో ఉందని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని 60లక్షల మంది రైతులు రుణాలు తీసుకుంటే 40లక్షల మంది మాత్రమే రైతులు రుణాలు తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించి రైతు రుణమాఫీకి క్యాబినెట్లో 27లక్షల కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి కేవలం 17లక్షల కోట్లు మంజూరు చేసింది అని దుయ్యబట్టారు.రైతు బంధు,కౌలు రైతులకు రైతు బంధు యాసంగి, వానాకాలం పంట కాలం ముగుస్తున్న నేటికీ ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచారు అని అన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తొలమ్ బంగారం,కె.సి.ఆర్ కిట్టు,అమ్మ ఒడి, మహిళలకు 2500,నిరుద్యోగభృతి,వంటి ముఖ్యమైన హామీలకు మంగళం పాడింది అని ఇట్టి విషయాలను ప్రజలోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను వివరించాలని అన్నారు. ఆశ్రిత పక్షపాతం పాటిస్తూ అనుయాయులకు పెద్ద పీట వేస్తున్నారని 9నెలల కాలములో ఒక్క కొత్త జి.ఓ ఇవ్వకుండా ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు.ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషించి మన హయాములో జరిగిన అభివృద్ధిని ప్రజలకు

వివరించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ హనీమూన్ పిరియడ్ ముగిసిందని ప్రజల సమస్యలపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. నాయకులు వ్యక్తిగత విమర్శలకు తావు ఇవ్వకుండా విధానాలపై మాట్లాడి ప్రజల మన్ననలు పొందాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,బి.లక్షమయ్య,సర్దార్ ఖాన్,మీడియా కన్వీనర్ నంది మల్ల. అశోక్,పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి, మాజీ ఎం.పి.పిలు కృష్ణనాయక్, పృథ్వీరాజ్ సంధ్య తిరుపతయ్య, జెడ్పీటీసీ లు రఘుపతి రెడ్డి, పద్మవెంకటేశ్,మాజీ మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,జగన్నాథం నాయుడు, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయికుమార్, వైస్ చైర్మన్ కర్రే స్వామి,మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు, వెంకటస్వామి,వేణు, రాళ్ళ.కృష్ణయ్య,రఘురామరావు,బి.బాలరాజు కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె.రవి,ఎల్లా రెడ్డి,మేకల.ఎల్లయ్య, జాతృనాయక్, చంద్రశేఖర్ నాయక్,మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్,మత్స్య సంఘం డైరెక్టర్ పుట్ట.బాలరాజు, నాగేంద్రమ్,నాయకులుఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్,కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,సయ్యద్ జమీల్, నందిమల్ల.రమేష్, ఎం.డి గౌస్, సేనాపతి, మైనారిటీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, వహీద్,సర్పంచులు, మాజీ ఎం.పి.టి.సిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి గౌసుద్దీన్ ఆపన్న హస్తం

టీ మీడియా, సెప్టెంబర్ 22,కారేపల్లి:

కారేపల్లిలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి ఇల్లు కూలిన బాదిత కుటుంబానికి బీఆర్ఎస్ మైనారిటీ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ తన ఆపన్న హస్తాన్ని అందించారు. వర్షానికి కారేపల్లి పెద్దమ్మగడ్డ కు చెందిన దిండి సీతారాములు ఇల్లు కూలిపోయింది. దీంతో ఆ కుటుంబం నిరాశ్రయులయింది. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు షేక్ గౌసుద్దీన్ బాధితులను ఆదివారం పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ వర్షానికి ఇల్లు కూలిన బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇందిరమ్మ ఇల్లు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆపదలో మానవత్వం చూపి ఆదుకున్న షేక్ గౌసుద్దీన్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లాఖాన్, అబ్దుల్లా వాహబ్, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం నేత భూక్యా వీరభద్రం

టి మీడియా, సెప్టెంబర్ 22,వైరా ప్రతినిధి:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సిపిఎం లక్ష్మీపురం గ్రామ శాఖ మహాసభ ధరావత్ నంద్యా నాయక్ అధ్యక్షతన జరిగినది. మహాసభ సూచికంగా పార్టీ పతాకాన్ని జట్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అమరవీరులు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహసభలో ముఖ్య అతిథులుగా భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితంగా ఈ ప్రాంతం భూ సమస్య పరిష్కారం చేశామని పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు సాధించమని మిగిలి ఉన్న సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ఎర్రజెండా నాయకత్వం పోరాటాలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కొరకు సిపిఎం నాయకత్వన జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా కావూరి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చింతపల్లి ప్రసాద్ బానోతు హరిచంద్, జట్ల రవికుమార్, జట్ల ఆనందరావు, గ్రామ నాయకులు గోంగూర కనకయ్య, చింతపల్లి మోసయ్య, ఎస్కే సైదా, ఎస్.కె షరీఫ్, కొచ్చర్ల బిక్షం, పంచాక్షరి రామయ్య, కావూరి నాగమణి, చింతపల్లి నాగమణి, జూపూడి స్వప్న, గుగులోత్ కుమారి, భానోత్ శ్రీనివాసరావు, సంగేపు శేషయ్య పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

టీ మీడియా, సెప్టెంబర్ 22,కారేపల్లి:

కారేపల్లి మండలం అప్పాయిగూడెం కు చెందిన చింత సుదర్శన్(గజినీ) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. సుదర్శన్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రధాన అనుచరుడు ఎస్.ఎన్ నాయక్ 100కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేసినారు. చింత సుదర్శన్ సంస్మరణ కార్యక్రమానికి హాజరైన వారిలో ఎస్ ఎన్ నాయక్ మృతుని చిత్ర పటానికి నివాళ్లు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విష్ణు, భూక్యా రాములు, వాంకుడోత్ లక్కు, కోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి అభినందనలు

టీ మీడియా, సెప్టెంబర్ 22, వనపర్తి బ్యూరో :

తెలంగాణ వైతాళికుడు, వనపర్తి తొలి శాసనసభ్యుడు, తెలంగాణ సాంఘీక,సాహిత్యం రాజకీయ చైతన్యం అంటేనే పేరు గుర్తుకు వచ్చే సురవరం ప్రతాపరెడ్డి పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి పెడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, కవులు,కళ్లాకారులు,గాయకులు, ఉపాధ్యాయులు సాహిత్యవేత్తలు అభిమానులు తెలంగాణ ప్రభుత్వం కు ధాన్యావాదాలు తెలియచేస్తున్నారు. ఇది సముచితమైన నిర్ణయం. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ సాంఘీక జీవనానికి పునాది వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి , గ్రంథాలయాల, తెలంగాణ ఉద్యమాల్లో పలుగొన్నారు.గోల్కొండ పత్రిక ద్వార తెలంగాణ ఉనికిని చాటిన గొప్ప నాయకుడు సురవం అని, శంకర్ గౌడ్ అన్నారు . ప్రభుత్వానికి ప్రత్యేకఅభినందనలు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా లోని సాహితీ సంఘాలు, వనపర్తి సాహితీ కళా వేదిక ప్రభుత్వంకు విన్నతిపత్రం ఈవడం జరిగింది. స్పందించిన ప్రభుత్వానికి అభినందనలు. పేరును స్వాగతిస్తున్నామని శంకర్ గౌడ్ అన్నారు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వరద పరిహారం అందరికీ ఇవ్వాలి

టీ.మీడియా,సెప్టెంబర్ 22,చింతూరు :

వరదపరిహారం అందరికీ అందేలా చూడాలని జిల్లా బిజెపి కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల ప్రెసిడెంట్ డివి యస్ రమణారెడ్డి, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ, మండల అధికారులను ఈ మేరకు ఆదివారం మండల అధ్యక్షులు గృహంలో విలేకరుల సమావేశంలో కోరారు. వైసిపి పాలన పోయినా ఇంకా ఆ మబ్బు వీడని అధికారులు జిల్లా కలెక్టర్ ను, ఐటిడిఏ పిఓ ను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. చింతూరు మండలంలో గత జులై నుండి ఇప్పటివరకు శబరి నది పరివాహక ప్రాంతంలో మూడుసార్లు వరదల సంభవించి రైతులు పంటలు నష్టపోయారు. వందరోజుల పని లేక, చేయడానికి కూలి లేక, ఆటో కార్మికులు చింతూరు చుట్టూ నీరు చేరడంతో ఆటోలు నడవక, సంతకు వెళ్లాల్సిన చిరు వ్యాపారులు వ్యాపారాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యారు. చింతూరులో కొంతమందికి మాత్రమే రాశారని, చింతూరు ఊరు మొత్తంలో ఉన్న ప్రజలకు జీవనభృతి, ప్రభుత్వం నుంచి రావలసిన, ఆర్థిక సహాయం 10 వేలు నష్టపరిహారాన్ని అందరికీ అందేటట్లు చూడాలని కోరారు. అందరికీ అందకపోతే తాము ఉన్న తాది కాదారుల దృష్టికి తీసుకెళ్తామని, అధికారులు వైసిపి పార్టీ మబ్బు వీడి ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు. విషయంలో తాము ఐటీడీఏపీఓకి సమస్యను వివరించామని తెలిపారు. ఇందుకు విరుద్ధంగా చేసే అధికారులపై తాము ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

గృహ నిర్మాణ సామాగ్రి వితరణ

టీ.మీడియా,సెప్టెంబర్22,చింతూరు:

భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గుడ్ల కనకా రెడ్డి డ్రైవర్ కు చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా కూలి నేలమట్టమయింది. ఒక్కసారిగా జరిగిన ఈ హఠాత్పరిణామానికి కనకా రెడ్డి కుటుంబం నిలువ నీడ లేకుండా పోయింది. ప్రకృతి కన్నెర్ర చేసి డ్రైవర్ కుటుంబాన్ని గూడు లేకుండా చేయడం పట్ల ఇరుగుపొరుగువారు గ్రామస్తులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వద్దకు వెళ్లి సహాయం అర్జించవలసినదిగా సలహా ఇవ్వటంతో కనకా రెడ్డి కుటుంబం ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ కు తమ పరిస్థితిని వివరించడం జరిగింది. వెంటనే కనకా రెడ్డి కూలిన ఇంటిని పరిశీలించి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఇంటికి కావలసిన నిర్మాణ సామాగ్రి 10 సిమెంట్ రేకులు. పది ఇనుప పైపులను జెకె సిటీ ట్రస్ట్ ద్వారా తన సొంత వాహనంలో తరలించి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు జరిగి ప్రధానంగా సామాన్య మధ్యతరగతి కుటుంబాలు నివాసాలను కోల్పోయి నిస్సహాయులుగా మారుతున్నారని నేను చేసే ఈ చిన్న సహాయం వారి నష్టాన్ని పూరించలేదని పొరుగువారు కూడా ఎంతోకొంత తమకు తోచిన విధంగా సహకారం అందించగలిగితే చితికిపోయిన కుటుంబానికి జీవం పోయవచ్చు అన్నారు. కుటుంబ యజమాని అనారోగ్యంతో బాధపడుతూ ఇల్లు కూడా లేని దుర్భర పరిస్థితి ఏర్పడటం దురదృష్టకరమని సాటివారి కష్టాల్లో ఉన్నప్పుడు చేదోడు వాదోడుగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకేసి ట్రస్ట్ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్. సభ్యులు అబ్రార్ ఖాన్. నాయకులు ముత్యాల శ్రీరామ్. పసుపులేటి సాల్మన్ రాజు. పొదిలి రామారావు. ట్రస్ట్ సభ్యులు షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

- ఉత్సాహభరితంగా మహాసభలు

టీ మీడియా, సెప్టెంబర్ 22,కారేపల్లి:

ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలు శరణ్యమని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర లు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి 1,2 సిపిఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టని బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజల మధ్య విభజన సృష్టిస్తాయని విమర్శించారు. ప్రజల అప్రమత్తంగా ఉండి ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే వారికి మద్దతు పలకాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలంతో తగిన మూల్యం చెల్లించుకుందని, అదే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం నడవ వద్దని హితవు పలికారు. సింగరేణి ప్రభావిత గ్రామాలైన ఉసిరికాయలపల్లి భాగ్యనగర్ తండా పోలంపల్లి లకు నిరంతరం మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి పనులను సింగరేణి కాలరీస్ సంస్థ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మహాసభలో ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకుల ఆవిష్కరించారు. అనంతరం ఉసిరికాయలపల్లి శాఖ-1 కార్యదర్శిగా తేజావత్ చందర్, శాఖ-2 కార్యదర్శిగా దాసరి సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానోత్ బన్సీలాల్, నాయకులు దాసరి మల్లయ్య, పోతురాజు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షుడు బచ్చురాము

టీ మీడియా, సెప్టెంబర్ 22, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.5,000/- క్వింటాలుకు రూ ,300/- కమీషన్ ఇస్తామని హామి ఇచ్చియున్నారు. వనపర్తి జిల్లాలోని రేషన్ షాపుకు సరఫరా అవుతున్న సరుకులు సరైన తూకం లేకుండా సరఫరా చేస్తున్నందున రేషన్ డీలర్లు నష్టపోవుచున్నందున సరుకులు సరైన తూకం చేసి పంపుట, హమాలీల పెత్తనం నిలువరించుట గురించి మెగా రెడ్డికి వివరించారు. 9 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీకి హామి ఇచ్చియున్నందున అట్టి హామిని అమలు చేయాలని ఎమ్మెల్యే లను కోరారు.రేషన్ డీలర్ అకాల మరణం సంభవిస్తే రూ.20,000/- దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయం, ఇన్సూరెన్స్ రూ..10,00,000/- అందించి డీలరు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. రేషన్ డీలరు షాపులకు వచ్చే సరుకును దింపుడు హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలి.కోవిడ్,కరోనా సమయాల్లో మరణించిన రేషన్ డీలర్లకు ప్రభుత్వం వెంటనే ఎక్స్రేషియా ఇవ్వాలి.రేషన్ షాపులకు తూకం తక్కువ బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్నవాటిని వాపసు తీసుకోవాలి. రేషన్ డీలర్లపై హమాలిల దౌర్జన్యం, హమాలి ఖర్చులు కాకుండా చాయ తాగడానికి, లారీ డ్రైవరు బత్తా అని గొడవపడి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. కావున మాయందు దయవుంచి పై విషయములను పరిశీలించి మా ఇబ్బందులను తొలగించి రేషన్ షాపులలో 9రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రేషన్ డీలర్లు రాఘవేంద్ర, ప్రవీణ్, ఆనంద్, మన్యం, జనార్ధన్, గోపి పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలు మరువరానివి

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 22, వనపర్తి బ్యూరో :

ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువరానివని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు.సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ ఉత్తమ ఫలితాలు సదిస్తున్నారని, తక్కువ వేతనంతో పనిచేస్తున్నామనే భావన ఏమాత్రం లేకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నారని కొనియాడారు. జడ్పీమాజీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధునాతన సాంకేతిక విజ్ఞానంపై చిన్నప్పటి నుండే విద్యార్థులలో ఆసక్తిని కలిగించాలని, తద్వారా చక్కటి భవిష్యత్తుకు బాటలు వేసిన వారవుతారని అన్నారు.జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 100మంది ఉపాధ్యాయులను నిర్వాహకులు శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, డి సి ఇ బి జిల్లా కార్యదర్శి సూర చంద్ర శేఖర్,గణేష్ కుమార్,శుభ లక్ష్మి బైరోజు చంద్ర శేఖర్,కందూరు నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాస్, సత్తార్ డివి వి యస్ నారాయణ,గంధం నాగరాజు, కె.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ వాగులో పడి వ్యక్తి మృతి

టీ మీడియా, సెప్టెంబర్ 22,కారేపల్లి:

గేదెలు కాస్తూ బుగ్గవాగులో జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం రొట్టమాకురేవు సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రొట్టమాకురేవు కు చెందిన తోలెం ముత్యాలు(70) ఆదివారం గేదెలు తోలుకొని గ్రామ సమీపంలోని బుగ్గవాగు వద్దకు వచ్చాడు. గేదెలు వాగులో నుంచి బయటకు రప్పించే ప్రయత్నంలో ముత్యాలు కాలుజారి వాగులో పడిపోయాడు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ ప్రవాహంలో ముత్యాలు కొట్టుకుపోయాడు. దీనిని గమనించిన చుట్టుపక్కల వారు గ్రామస్తులకు కబురు చేసి బుగ్గవాగులో వెతికారు. ముత్యాలు శవమైతేలాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. మృతునికి భార్య గతంలో చనిపోగా ప్రస్తుతం ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

- ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు

టీ మీడియా, సెప్టెంబర్ 22, వనపర్తి బ్యూరో :

ఖిల్లా ఘణపురం మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో ఇంటెలిజెన్స్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన జానకి రాములు కి ఖిల్లా ఘణపురం మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్దలు,రాజకీయ నాయకులు, యువకులు పదవి విరమణలో భాగంగా ఘన స్వాగతం పలికారు. వివిధ గ్రామ నాయకులు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఎలాంటి రాజకీయాల బేధా భావాలు లేకుండా, కుల మతాలకు అతీతంగా, మండల గ్రామ ప్రజలతో సన్నిహితంగా మండల శాంతి భద్రతకు ఎంతో సేవ చేశారని తెలియజేశారు.గ్రామ ప్రజలు మండల నాయకులతో విడదీయలేని అవినాభావ సంబంధం ఏర్పరచుకుని తన పదవీ విరమణ చేస్తున్నందుకు ఎంతో బాధాకరమని మండల నాయకులు మాట్లాడారు. జానకి రాములు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన కూడా ఎప్పటికీ మీ అందరిలో ఉంటాననీ ఖిల్లా ఘనపురం గ్రామ ప్రజలంతా ఇలాగే కలిసి మెలిసి సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరు మీ వ్యక్తిగత పనులు చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, మండల నాయకులు, గ్రామాల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశనికి హాజరైన మాజీ మంత్రి

టీ మీడియా, సెప్టెంబర్ 22,వేంసూరు :

మండల పరిధిలో గల కల్లూరుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుంబూరు లక్ష్మారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై, శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు బండి గురునాథ రెడ్డి, బైరెడ్డి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచూరి గంగరాజు, చిక్కాల రామిరెడ్డి, పురం నాగేశ్వరావు, కొర్రపాటి సాల్మన్ రాజు, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, చెలికాని రాజబాబు, జలగం సంపత్, గోళ్ళ అప్పారావు, వడ్లమూడి కృష్ణయ్య, గోపాల స్వామి, తుమ్మూరు రామిరెడ్డి, మాదిరాజు లక్ష్మణరావు, జనార్దన

నడిరోడ్డు పైన కూరగాయల విక్రయం

- అపరిష్కృతంగా మార్కెట్ సమస్య
- వృధాగా విలువైన భవనాలు

టీ మీడియా, సెప్టెంబర్ 22, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో నడిరోడ్డు పైన కూరగాయల విక్రయం, ప్రభుత్వాలు మారిన మారిని సమస్య, నూతనంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ ను నూతన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలైనా పరిశీలించని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, నిమ్మకు నిరీత్తినట్టుగా వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు, నిరుపయోగంగా ఉన్న కూరగాయల మార్కెట్ ను కన్నెత్తి చూడని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , సంత వచ్చిందంటే ప్రజలకు చింత, మార్కెట్ కు ఎక్కడ ఎలా వెళ్లాలో ఎక్కడ కూరగాయలు కొనాలో తెలియని పరిస్థితి జిల్లా ప్రజల్లో ఏర్పడింది. సందట్లో సడే మీ అన్నట్టు అదివారం సంతలో దొంగల హల్ చల్, లబోదిబో అంటున్న వ్యాపారులు, ప్రజలు . వనపర్తిలో ప్రజావసరాల నిమిత్తం నిర్మిస్తున్న మార్కెట్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వీటి కోసం కేటాయించి నిర్మించిన పలు విలువైన భవనాలు వృధాగా మారి పనికి రాకుండా పోతున్నాయి. అధికారులకు ముందుచూపు లేకపోవడంతో ఇప్పటికే నిర్మించిన మార్కెట్ మూత పడిన్నాయి. పట్టణంలో మార్కెట్ సమస్య అపరిష్కృతంగా మిగిలిపోయింది. ఈ కారణంగా కూరగాయల క్రయవిక్రయాలు ప్రధాన రహదారులపైనే కొనసాగుతున్నాయి. దీంతో పట్టణంలో తరచుగా ట్రాఫిక్ – సమస్య తలెత్తుతోంది. పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా కమాన్ చౌరస్తాలోనే చేపల మార్కెట్లకు ఎదురుగా తాళ్ల చెరువు వాగుపైనే కూరగాయల మార్కెట్ భవనాన్ని గతంలో నిర్మించారు. దీని కోసం అప్పుల్లో రూ.15 లక్షల వరకు వెచ్చించారు. అయితే భవనంలో క్షయవిక్రయాలకు అనుగుణంగా వసతులు లేకపోవడంతో వ్యాపారులందరికీ దుకాణాలు ఏర్పాటు చేయలేదు. ఫలితంగా కూరగాయల విక్రయాలకు ఎవరూ ముందుకు రాలేదు. తద్వారా ఇది కూడా నిరుపయోగంగా మారింది. గాంధీచౌక్ ప్రాంతం కందకం వద్ద దాదాపు రూ. కోటి వ్యయంతో మరో కూరగాయల మార్కెట్ నిర్మించారు. పట్టణంలోని పాత ప్రాంతానికి ఇది ఉంటుందని భవించి దీన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ 25 మంది వ్యాపారులకు సరిపడేలా వసతులు కల్పించారు. ప్రారంభంలో కొంత కాలం పాటు ఇక్కడ క్రయ విక్రయాలు. జరిగినా తర్వాత నిర్వహణ లోపాలు పెరిగాయి. నిరుపయోగంగా ఉండడం వలన రోడ్డుపైన వర్షంలోకూరగాయలఅమ్ముతున్నారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ప్రజలకు జిల్లా ప్రజలకు అన్ని వసతులతో నూతన కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలి

- సిపిఎం నేత భూక్యా వీరభద్రం

టీ మీడియా, సెప్టెంబర్ 22 ,కొణిజర్ల:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సిపిఎం లక్ష్మీపురం గ్రామ శాఖ మహాసభ ధరావత్ నంద్యా నాయక్ అధ్యక్షతన జరిగినది. మహాసభ సూచికంగా పార్టీ పతాకాన్ని జట్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితంగా ఈ ప్రాంతం లో భూ సమస్య పరిష్కారం చేశామని . పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు సాధించమని మిగిలి ఉన్న సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ఎర్రజెండా నాయకత్వం పోరాటాలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కొరకు సిపిఎం నాయకత్వన జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా కావూరి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చింతపల్లి ప్రసాద్, బానోతు హరిచంద్, జట్ల రవికుమార్, జట్ల ఆనందరావు, గ్రామ నాయకులు గోంగూర కనకయ్య, చింతపల్లి మోసయ్య, ఎస్కే సైదా, ఎస్.కె షరీఫ్, కొచ్చర్ల బిక్షం, పంచాక్షరి రామయ్య, కావూరి నాగమణి, చింతపల్లి నాగమణి, జూపూడి స్వప్న, గుగులోత్ కుమారి, భానోత్ శ్రీనివాసరావు, సంగేపు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలో పమ్మి విద్యార్థులు ఎంపిక..

టీ మీడియా, సెప్టెంబర్ 22, ముదిగొండ :

ముదిగొండ మండల స్థాయి పాఠశాల క్రీడాలు బాణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.. ఈ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పమ్మి కోకో క్రీడల్లో మండలంలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది... జోనల్ స్థాయి క్రీడా పోటీలకు కోకో విభాగం నుండి సమీన, కావ్యశ్రీ , విద్యార్థులు ఎంపికయ్యారని, సీనియర్ కేటగిరీలో రామ్ చరణ్ అభిరామ్, కబ్బడి క్రీడ నుండి సందీప్ జోనల్ స్థాయికి అర్హత సాధించడం జరిగిందని.. ఇందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రామయ్య గారు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు అభినందించడం జరిగింది...

అన్నమాచార్యుల వంశీయుల పూజలు

టీ మీడియా, సెప్టెంబర్ 22, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో తాళ్లపాక అన్నమాచార్యుల 12వ తరం హరి నారాయణ చార్యులు తాళ్లపాక స్వామీజీ వంశీయులు పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, స్వామి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి మీద కోదండరామస్వామి వారి మీద సంకీర్తనలు పాడి, స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. అలాగే ఆర్ఎస్ గాజులపల్లి లోని మరకత లింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి మీద కీర్తనలు పాడారు. ఈయన తిరుమల శ్రీవారి ఆలయం సంకీర్తన కైంకర్య పరులుగా సేవలందిస్తారు. నిత్యం సుప్రభాత సేవలో నాలుగు సంకీర్తనలు, మధ్యాహ్నం నందు స్వామివారి నిత్య కళ్యాణోత్సవంలో, కన్యాదాతగా వ్యవహరిస్తూ, రాత్రి ఏకాంత, పవళింపు సేవలో గానం చేస్తూ, స్వామివారి సేవలో పాల్గొంటూ ఉంటారు.

కట్టమీద పిచ్చి మొక్కలను తొలగింపజేసిన కార్పొరేటర్

టీ మీడియా. సెప్టెంబర్ 22.పటాన్చెరు:

డివిజన్ పరిధిలోని తిమ్మకచెరువు కట్టమీద, మున్నూరు స్మశాన వాటిక దారిలో సర్కార్ తుమ్మ (పిచ్చి మొక్కలు) ఎక్కువ పెరిగినందువల్ల చేపలు పట్టే వారికి స్మశాన వాటికకు వెళ్లేవారికి చాలా ఇబ్బంది కలుగుతుందని తిమ్మకచెరువు కమిటీ సభ్యులు వెంకట్ ముదిరాజ్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారిని కలిసి సర్కార్ తుమ్మ (పిచ్చి మొక్కలను) తొలగించాలని విన్నవించగా, వెంటనే స్పందించిన కార్పొరేటర్ కట్టమీద పెరిగిన సర్కార్ తుమ్మ (పిచ్చి మొక్కలను) జెసిబి యంత్రాలను నియమించి తొలగింపజేయడం జరిగింది. అష్టల్ దగ్గరుండి క్లీనింగ్ పనులు చేయించడం జరిగింది. అనంతరం దసరా దేవీ నవరాత్రుల సందర్భంగా డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీవాసి రవీందర్ గోస్వామి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారిని కలిసి దేవి నవరాత్రులు నిర్వహించడం కొరకు మండపం వేసే స్థలంలో క్లీన్ చేయవలసిందిగా కోరారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జి హెచ్ ఎం సి సిబ్బందిని పురమాయించి పారిశుధ్య పనులు చేయించడం జరిగింది. అష్టల్ దగ్గరుండి క్లీనింగ్ పనులు చేయించడం జరిగింది.

మిలాద్ ఉన్ నబి ర్యాలీ

టీ మీడియా ,సెప్టెంబర్ 22,పటాన్ చెరు:

పట్టణంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన ర్యాలీలో మాదిరి ప్రిథ్వీ రాజ్ పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నవారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పరమత సహనాన్ని కలిగి ఉంటూ అన్ని మతాల ప్రజలు స్నేహపూర్వక వాతావరణంలో జీవించాలని ఆయన కోరారు.

కమ్యూనిటీ హాల్ భూమి కబ్జా

టీ మీడియా ,సెప్టెంబర్ 22, అశ్వారావుపేట ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామపంచాయతీలో ఎమ్మార్వో ఆఫీస్ పక్కన కొమరం భీం విగ్రహం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మందలపల్లికి చెందిన కొందరు వ్యక్తులు (అజీమ్ అండ్ టీం) సేవా సంస్థ అని చెప్పి ఆక్రమించారు,అట్టి చర్యను తీవ్రంగా ఖండిస్తున్న ఆదివాసీ సంఘాలు, ఇలాంటి చర్యలకు పాల్పడితే తగిన బుద్ధి చెబుతాం అంటున్న ఆదివాసి సంఘాలు,తక్షణమే ఇక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక గుడారాన్ని తీసివేయాలని లేకపోతే సంఘాల తరపున ధర్నా చేయాల్సి వస్తుందని ఆదివాసీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

- బీరం హర్షవర్ధన్ రెడ్డి.

టీ మీడియా ,సెప్టెంబర్ 22, విపనగండ్ల: విపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యపు బాలకృష్ణ,ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, దయ్యపు బాలకృష్ణ, భౌతికాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ కమలేశ్వర్ రావు, బి.ఆర్.ఎస్. మండల సీనియర్ నాయకులు ముంత మల్లయ్య, సత్యనారాయణ, సాయిబాబా, తదితరులు,వున్నారు.

అక్రమాలపై ఫిర్యాదు చేస్తే విచారిస్తాం

- కేంద్ర మంత్రి బండి సంజయ్

టీ.మీడియా,సెప్టెంబర్22,కరీంనగర్ :

అమృత్ పథకం అక్రమాలపై ఫిర్యాదు చేస్తే కేంద్రం విచారిస్తుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఓటుకు నోటుకు కేసు ఎందుకు విచారణ జరపలేదన ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు. కరీంనగర్ లో నేడు ఆయన మీడియా తో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అవినీతిలోకి కూరుకుపోయిందని బండి అన్నారు. కొంతమంది కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

హైడ్రాకి వ్యతిరేకం కాదు

తాను హైడ్రాకి వ్యతిరేకం కాదని కేంద్ర మంత్రి అన్నారు. అక్రమ కట్టడాలకు కారణమైన బీఆర్ ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నిష్పాక్షిపాతంగా కూల్చివేతలు చేపట్టాలన్నారు. చెరువులు ఆక్రమించిన ఎంతటి వారియినా చర్య తీసుకోవాలన్నారు.

హిందూ ధర్మంపై దాడి

తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ హిందూ ధర్మంపై దాడి అని బండి అన్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడటం హిందువుల మనోభావాలు ను దెబ్బ తీయడమే అని అన్నారు. పవిత్రమైన తిరుమల ప్రసాదంలో కల్తీ చేశారని ఆరోపణలు చేయడం సిగుచేటన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా దృష్టి సారించారని చెప్పారు. టీటీడీలో అన్యమతస్తులకు చోటు కల్పించకూడదని అన్నారు. ఉగ్రవాదులన పెంచి పోషించేది ఎంఐఎం అని బండి అన్నారు. ఓవైసీ కాలేజీలో పనిచేస్తున్నఫ్యాకల్టీ ఉగ్రవాదిగా పట్టుబడినట్లు చెప్పారు. 15 నిమిషాలు కేటాయిస్తే నరికి చంపుతాన్నన ఓవైసీ కి ఏం ఫోబియా ఉందన్నారు. హిందూ దేవుళ్లను కించ పరుస్తారని, ఎంఐఎం నేతలు ఇప్పటికీ జాతీయ గీతం ఆలపించరని చెప్పారు. ఓల్డ్ సీటు న్యూ సీటు గా మారుస్తానన్న వ్యాఖ్యలను ముస్లిం పెద్దలే సమర్థించారని గుర్తు చేశారు. సెక్యులర్ అనేవాళ్లు హిందువుల పండుగ ఏనాడైనా జరుపుకున్నారా అని ప్రశ్నించారు.

చురుగ్గా సభ్యత్వ నమోదు

తెలంగాణలో చురుగ్గా సభ్యత్వ నమోదు జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మెంబర్ షిప్ అభ్యయాన్ లో భాగంగా పది కోట్లు సభ్యత్వాలు నమోదు చేయాలని టార్గెట్ అని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సభ్యత్వ నమోదు వేగంగా జరుగుతోందని, ఈ నెల 25 వ తేదీ మెంబర్ షిప్ డ్రైవ్ చేయాలని పార్టీ అధినాయకత్వం నిర్దేశించిందన్నారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే
– బీరం హార్దవర్ధన్ రెడ్డి.

టీ మీడియా ,సెప్టెంబర్ 22, విపనగండ్ల:విపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యపు బాలకృష్ణ,ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, దయ్యపు బాలకృష్ణ, భౌతికాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ కమలేశ్వర్ రావు, బి.ఆర్.ఎస్. మండల సీనియర్ నాయకులు ముంత మల్లయ్య, సత్యనారాయణ,సాయిబాబా,తదితరులు,వున్నారు.

తమ్ముని మరణంతో, అన్న మృతి

టీ మీడియా, సెప్టెంబర్ 22, ఎండపల్లి: తమ్ముని మరణాన్ని తట్టుకోలేక దిగులు చెంది అన్న మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూరు గ్రామంలో సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పాత గూడూరు గ్రామానికి చెందిన రెడ్డి మల్ల నరసయ్య గత కొద్ది రోజుల క్రితం గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీ జరిగింది. సర్జరీ అనంతరం అతని ఆరోగ్యం మరింత క్షీణించి 15 రోజులు మృత్యుతో పోరాటం చేసి శుక్రవారం రోజున మరణించాడు. ఈ వార్త విన్న తన అన్న రెడ్డిమల్ల వెంకటి నాకన్నా ముందే మమ్మల్ని వదిలి పోయావా తమ్ముడు అంటూ తమ్ముడు శవం వద్ద రోధించిన నరసయ్య ఆ బాధనుండి తెరుకోలేక మనోవేదనకు గురై ఆదివారం తెల్లవారేసరికి శవమై కుటుంబ సభ్యులకు కనిపించాడు. రెండు రోజుల వ్యవధిలోనే రెడ్డి మల్ల కుటుంబ సభ్యులు ఇద్దరిని కోల్పోవడంతో ఊరంతా విషాదఛాయలు అలుముకున్నాయి . ఇప్పటికీ ఇంకా రక్తసంభందానికి విలువ ఉందని ఈ అన్నదమ్ముల మరణం మనకు చాటి చెబుతుంది. ఈరోజుల్లో బంధాలు బాంధవ్యాలకు విలువ లేని రోజులు, ఆస్తి తగాదాల్లో రక్తసంబంధీకులు గొడవలు పెట్టుకుని హత్యలు చేసుకున్న సంఘటనను కూడా ఎన్నో చూసాం. కానీ ఇది అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.

తూ తూ మంత్రంగా ఇంటింటి సర్వే

- పాలా వెంకట రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 22,వేంసూరు : అర్హులైన ప్రతి ఓటరును నమోదుచేయాలని, అనర్హులను తొలగించాలని,, మార్పులు, చేర్పులు సక్రమంగా జరగాలనే కృత నిశ్చయంతో జిల్లా కలక్టర్ ఓటరు జాబితా సర్వేను ఇంటింటికీ వెళ్లి చేయాలని పిలుపునివ్వగా తూ తూ మంత్రంగా సర్వే చేస్తున్నారని బి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాలా మాట్లాడుతూ తమ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నోటీస్ బోర్డ్ లో ఓటర్ జాబితా లిస్ట్ పొందుపరచలేదని అట్టి విషయమై ఎంపీఓ భూక్యా రంజిత్ కుమార్ ను చరవాణి ద్వారాఅడగగా చూస్తాం చేస్తాం అన్నారు కానీ ఎందుకు ప్రకటంచడం లేదని అన్నారు ,అధికార పార్టీ ఎజెంట్లా అధికారులా మీరు అని ప్రశ్నించారు. ఒంటెద్దు పోకడ పోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. బి.ఆర్.ఎస్.నేత గొర్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితా సర్వే కాంగ్రెస్ సర్వేలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటే అన్ని పార్టీ లను కల్పుకోకుండ ఏకపక్ష నియంత పాలన చేయడమా అని నేత మిరియాల ప్రసాద్ ప్రశ్నించరు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలు చేరి నష్ట పోయిన బాధితులకు ఇచ్చే పరిహారంలో కూడా రాజకీయం చేశారని, లబ్ధిదారుల జాబితా గ్రామాలలో పంచాయతీ కార్యాలయం వద్ద వుంచలేదని ఎందుకు అంత గోప్యత అన్నారు. వరద బాధితుల సహాయాన్ని కూడా అర్హులకు అందలేదని ఆరోపణలు వస్తున్నాయని,అట్టి సొమ్మును ఎవరు బుజించారో ఇక ఆ వెంకన్నకే ఏరక అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు,మారాజు సురేష్,దొడ్డా వెంకట కృష్ణారెడ్డి, బి.ఆర్.ఎస్.నేత,లచ్చన్నగూడెం సహకార సంఘం అధ్యక్షులు గంధ్ర సోమిరెడ్డి, దూబా శ్రీనివాసరెడ్డి,పుచ్చకాయల శంకర్ రెడ్డి,నూనె హరిబాబు, కుక్కపల్లి సుధాకర్,రాయల సత్యనారాయణ,జాబిశెట్టి కోటేశ్వరరావు,పదిలం సాయిబాబు,జుంజునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాతృత్వాన్ని చాటుకున్న ములకలపల్లి ఎస్సై

టీ మీడియా ,సెప్టెంబర్ 22, అశ్వారావుపేట ప్రతినిధి: అశ్వారావుపేటనియోజకవర్గం పరిధిలోని ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్ ఆదివారం దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవలే పూసుగ్గూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న స్కూల్ పిల్లలు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఎస్సై స్పందించారు. తన సొంత ఖర్చులు వెచ్చించి ప్రతి ఒక్క విద్యార్థికి 5000.రు చొప్పున మొత్తం 30.వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా బాధిత పిల్లల తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై కి పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వెదుర్లు పట్టివేత

టీ మీడియా మే, సెప్టెంబర్ 22, మహానంది: బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న వెదుర్లను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మహానంది మండలం తమ్మడపల్లె సమీపంలో బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 350 వెదురు కర్రలను, అటవీ శాఖ నైట్ పెట్రోలింగ్ బృందం సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు మహానంది డిఆర్ఓ హైమావతి తెలిపారు. బొలెరో వాహనాన్ని, వెదుర్లను, అటవీ శాఖ కార్యాలయానికి తరలించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామకృష్ణ, మొబైల్ పార్టీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పరమేశ్వరి, శ్రీను, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పడి మహిళా మృతి

టీ మీడియా, సెప్టెంబర్ 22, వనపర్తి బ్యూరో : వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామంలో గొల్ల పద్మమ్మ యాదయ్య పొలంలో గొర్రెలను మేపుకుంటుంటే పిడుగు పడి మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సంతాపం తెలియజేయడం జరిగింది. చిన్నారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారాయణ, మాజీ సర్పంచ్ వెంకటయ్య, కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు

టీ మీడియా, సెప్టెంబర్ 22, గోదావరిఖని ప్రతినిధి: రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కుమారుడు నితీష్ ఠాకూర్ జన్మదినం సందర్భంగా పలువురు మంత్రులు శాసనసభ్యులు హాజరై నితీష్ కు శుభాకాంక్షలు తెలిపారు. నితీష్ ఠాగూర్ కు మిఠాయిలు తినిపించి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి, ధర్మపురి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో, పాటు పలువురు శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దీవించారు.

రౌడీ షీటర్ల ప్రవర్తన పై పోలీసునిగా

టీ మీడియా,సెప్టెంబర్ 22, గోదావరిఖని ప్రతినిధి: రామగుండం కమిషనరేట్ పరిధి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నాలుగు పార్టీలతో రౌడీషీటర్లను ఉదయం 6 గంటల నుండి 8 గంటల మధ్య సమయంలో రౌడీ షీటర్ల ఇండ్లలో తనిఖీ చేశారు. ఈ తనిఖీలు రౌడీషీటర్ గా నమోదు చేయబడిన ప్రస్తుత నడవడిక వారి వారి పనుల గురించి విచారించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వాటికి సంబంధించిన కత్తులు గాని మారణ ఆయుధాలు, పేలుడు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర వస్తువులు తనిఖీ చేశారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు లో పాల్గొన రాదని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు రమేష్,భూమేష్ మరియు 30 మంది సిబ్బంది ఉన్నారు.

రజక సంఘం అధ్యక్షులు గా నేరెళ్ల అశోక్

టీ మీడియా, సెప్టెంబర్ 22,ఎండపల్లి: మండలంలోని రజక సంఘం సభ్యులు నూతన కార్యవర్గం ఎన్నికలో మండల అధ్యక్షులు గా నేరెళ్ల అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కల్వరమేష్, కోశాధికారి కాంపల్లి సంపత్, ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సాగర్, గన్నేరు వరంసతీష్, నేరెళ్లనరసయ్య, ప్రధాన కార్యదర్శి మైలారంసతీష్, కటుకూరు పెద్దన్నకార్యదర్శి గన్నేరువనంశ్రీనివాస్, గన్నేరువరం రవి,నేరెళ్ల పోచయ్య, కటుకూరువెంకటేష్ఎన్నికయ్యారుఈ సందర్భంగాఅశోక్ మాట్లాడుతూ మండలం లోని రజక సంఘం వారికి ఎల్లవేళలా వెంట ఉండి సహాయ సహకారాలు అందిస్తానని నన్ను ఎన్నుకున్న వారి అందరికి ధన్యవాదాలు అని తెలుపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.